# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

గురువారం THURSDAY 29.8.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 65 ‖ వెల (Price) రూ.6.50

ఏకాదశి

గురువారం, సూర్యోదయం: 6-02, సూర్యాస్తమయం: 6-32. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం వర్ష రుతువు శ్రావణ మాసం కృష్ణ పక్షం తిథి: ఏకాదశి రాత్రి 1-38 వరకు. నక్షత్రం: ఆరుద్ర సాయంత్రం 4-40 వరకు. వర్జ్యం: తెల్లవారుజామున 5-18 నుంచి మర్నాడు ఉదయం 6-59 వరకు. రాహుకాలం: పగలు 1-50 నుంచి పగలు 3-23 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 10-12 నుంచి ఉదయం 11-01 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 3-11 నుంచి సాయంత్రం 4-01 వరకు. అమృతకాలం: ఉదయం 6-20 నుంచి ఉదయం 7-59 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


**జహీరాబాద్‌కు ఇండస్ట్రియల్ స్మార్ట్‌సిటీ**

- ఎన్ఐసీడీపీ కింద కేంద్రం మంజూరు
- 1.74 లక్షల మందికి ఉపాధి కల్పన
- దేశవ్యాప్తంగా 12 కేటాయింపు › 12
- కేంద్ర క్యాబినెట్ ఆమోదం

**పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..**

# అవి సాక్ష్యాలు కానేకావు!



విచారణ సందర్భంగా ధర్మాసనం కీలక వ్యాఖ్యలు

**కస్టడీలోని నిందితులు ఇచ్చే నేరారోపణ వాంగ్మూలాలను ఎవిడెన్స్‌గా తీసుకోవద్దు**

**వాటిని ఆధారాలుగా కోర్టులు పరిగణించొద్దు**

**పీఎంఎల్ఏ కేసుల్లో సుప్రీంకోర్టు కీలక తీర్పు**

**ఈడీ కేసులకూ 'బెయిల్ రూల్': ధర్మాసనం**

**తాజా తీర్పుతో 'ఢిల్లీ మద్యం పాలసీ కేసు' నీరుగారినట్టే అంటున్న న్యాయ నిపుణులు**

- ఢిల్లీ మద్యం విధానం కేసులో ఆప్ నేత మనీశ్ సిసోడియాకు బెయిల్ మంజూరు చేస్తూ మేము 'బెయిల్ అనేది నియమం.. జైలు అనేది మినహాయింపు' అనే సిద్ధాంతాన్ని ఉటంకించాం. పీఎంఎల్ఏ సెక్షన్ కింద ఈడీ నమోదు చేసే మనీలాండరింగ్ కేసుల్లోనూ ఈ నియమం వర్తిస్తుంది.
- వ్యక్తి స్వేచ్ఛ అనేది ఎప్పటికీ ఒక నియమమే. దాన్ని కోల్పోవడం అనేది మినహాయింపుగానే ఉండాలి. ఆ స్వేచ్ఛను కోల్పోవాల్సి వస్తే.. అది చట్టబద్ధంగానే జరుగాలి.
- పీఎంఎల్ఏ కేసుల్లో 2 నిబంధనలను (ట్విన్ టెస్టులు) సంతృప్తిపరిస్తే బెయిల్ ఇవ్వొచ్చు. (నిందితుడు నేరం చేయలేదు. బెయిల్ ఇచ్చినా నేరం చేసే అవకాశం లేదు)
- కస్టడీలో ఉన్నప్పుడు సాధారణంగా అధికారులు నిందితుల నుంచి వాంగ్మూలాల్ని తీసుకుంటారు. అందులో కొన్ని ఇతరులపై చేసే నేరారోపణలుగా ఉంటాయి. అలాంటి సందర్భాల్లో వాటిని సాక్ష్యంగా పరిగణించి కేసులు నమోదు చేయడం సరికాదు.
- వాటిని సాక్ష్యాధారాలుగా ఆమోదిస్తే, అది న్యాయ నిబంధనలకు విరుద్ధమే అవుతుంది.

(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, ఆగస్టు 28 (నమస్తే తెలంగాణ): ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) నమోదుచేసే మనీలాండరింగ్ కేసుల్లోనూ (పీఎంఎల్ఏ కేసులు) 'బెయిల్ నియమం' వర్తిస్తుందని సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది. కస్టడీ సమయంలో నిందితులు చేసే నేరారోపణలు సాక్ష్యాలు కాబోవని, ఎట్టిపరిస్థితుల్లో వాటిని కీలక ఆధారాలుగా పరిగణించి కేసులు నమోదు చేయవద్దని స్పష్టం చేసింది. ఈ మేరకు అక్రమ మైనింగ్‌కు సంబంధించిన కేసులో జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సొరేన్ సన్నిహితుడు ప్రేమ్ ప్రకాశ్‌కు బెయిల్ మంజూరు చేస్తూ జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌తో కూడిన ద్విసభ్య ధర్మాసనం బుధవారం ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. కస్టడీలోని నిందితులు ఇచ్చే నేరారోపణల వాంగ్మూలాలు సాక్ష్యాలుగా చెల్లవంటూ సుప్రీంకోర్టు ధర్మాసనం తేల్చిచెప్పడంతో 'ఢిల్లీ మద్యం పాలసీ' కేసు మొత్తంగా నీరుగారిపోయినట్టేనని న్యాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. మద్యం › 7వ పేజీలో



శంషాబాద్ విమానాశ్రయం వద్ద అభిమానులకు అభివాదం చేస్తున్న కవిత





బెయిల్ అనంతరం గురువారం బంజారాహిల్స్‌లోని ఇంటికి చేరుకున్న కుమార్తె కవితను హత్తుకుని భావోద్వేగానికి గురైన తల్లి శోభమ్మ. రాఖీ పౌర్ణమి రోజున జైలులో ఉన్న కారణంగా సోదరుడు కేటీఆర్‌కు రాఖీ కట్టలేకపోయిన కవిత.. ఇంటికి చేరుకోగానే రాఖీ కట్టారు. కేటీఆర్ ఈ ఫొటోను ఎక్స్‌లో షేర్ చేస్తూ రాఖీ వేడుకలకు ఇప్పుడు పరిపూర్ణత లభించిందని పేర్కొన్నారు.

# పోరాటం ఆగదు

ఏ తప్పూ చేయకున్నా రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే నాపై కేసు పెట్టారు. ఈ విషయం అందరికీ తెలుసు. నా విడుదల కోసం వేచి చూసిన తెలంగాణ సమాజానికి వినమ్రంగా చేతులెత్తి నమస్కరిస్తున్నా. అంతిమ విజయం సాధించే దాకా పోరాడతా. ప్రజాక్షేత్రంలో మరింత బలంగా పనిచేస్తా.

*- కల్వకుంట్ల కవిత*

**ఉద్దేశపూర్వకంగా నాపై కేసులు.. నిజం నిలకడగా తెలుస్తుంది**

**కేసీఆర్ నాయకత్వంలో ఇంకా బలంగా పనిచేస్తా: కవిత**

**కవితకు స్వాగతం పలికిన బీఆర్ఎస్ శ్రేణులు, జాగృతి నేతలు**

**ఎయిర్‌పోర్టు, ఇంటివద్దకు తరలివచ్చిన నేతలు, అభిమానులు**

**తల్లికి పాదాభివందనం చేసి, అన్నకు రాఖీ కట్టి.. భావోద్వేగం**

హైదరాబాద్, ఆగస్టు 28 (నమస్తే తెలంగాణ): రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగంగా తనపై ఉద్దేశపూర్వకంగా మోపిన కేసులో కడిగిన ముత్యంలా సంపూర్ణంగా బయటికి వస్తానని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. తమకు న్యాయవ్యవస్థపై నమ్మకం ఉన్నదని, అంతిమ విజయం సాధించేవరకు అన్ని వేదికల మీద పోరాటం కొనసాగుతూనే ఉంటుందని తెలిపారు. బుధవారం ఢిల్లీ నుంచి హైదరాబాద్ బయలుదేరే ముందు, హైదరాబాద్‌లోని ఇంటికి చేరుకొన్న ఆమె మీడియాతో మాట్లాడారు. ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుందని అన్నారు. నిజం నిలకడగా తెలుస్తుందని చెప్పారు. కుటుంబానికి, సమాజానికి తనను ఎంతో కాలం దూరం చేయలేరని తేల్చిచెప్పారు. ఏ తప్పూ చేయకపోయినా రాజకీయ కక్షసాధింపులో భాగంగా తనపై కేసు నమోదు చేశారనే విషయం ప్రతి ఒక్కరికి తెలిసిపోయిందని వెల్లడించారు. ఎట్టి › 2వ పేజీలో

# ఇదేం ద్వంద్వనీతి?



**బీఆర్ఎస్ నేతలే లక్ష్యంగా కూల్చివేతలు**

ఒవైసీ మెడికల్ కాలేజీకి సమయం ఇస్తామన్న సీఎం, హైడ్రా కమిషనర్

ఎమ్మెల్యే మల్లారెడ్డికి చెందిన ఎంఎల్ఆర్ఐటీకి రెవెన్యూశాఖ మరోసారి నోటీసులు

ఏడు రోజుల్లో ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మాణాలు కూల్చివేయాలని హెచ్చరిక

111 జీవో పరిధిలోనూ నోటీసులు జారీచేస్తున్న స్థానిక సంస్థలు

హైదరాబాద్ సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, ఆగస్టు 28 (నమస్తే తెలంగాణ): 'ఒక రాజును గెలిపించుటలో ఒరిగిన నరకంఠాలెన్నో!'.. హైదరాబాద్‌లో సాగుతున్న కూల్చివేతల పర్వం దాశరథి పాటను గుర్తుచేస్తున్నది. గీతానుసారంగా పురుడుపోసుకున్నాయని చెప్తున్న ఈ కూల్చివేతలు ఎన్ని హైడ్రామాలు సృష్టించినా చివరకు బీఆర్ఎస్ నేతల నిర్మాణాల మజిలీ చేరే దాకా విశ్రమించేలా కనిపించటం లేదు. కాకపోతే ఈ మధ్యలో పేదోళ్ల గూడుపై బుల్డోజర్ల దాడులు. రాజు సంతృప్తి చెందేవరకు ఇంకెంత మంది సామాన్యులు బజారున పడాల్సి వస్తుందోనన్న ఆందోళన వ్యక్తమవుతున్నది. ముఖ్యంగా జంట జలాశయాల పరిధిలోని ప్రభుత్వ పెద్దల సౌధాల గుట్టురట్టయినా ఏ ఒక్కరూ అటువైపు కన్నెత్తి చూడకపోవటం.. ఒవైసీ వైద్య కళాశాలకు 'హితో' ధికంగా గడువు ఇవ్వడం ఒకవంతైతే.. బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులకు వరుసగా నోటీసులు జారీ చేస్తుండటంతో పాటు జన్వాడ ఫాంహౌస్ దగ్గర చోటుచేసుకుంటున్న నాటకీయ పరిణామాలు మరోవంతు. ఈ నేపథ్యంలో హైడ్రా కూల్చివేతలను గమనిస్తే ప్రతి నిర్మాణంలోనూ రాజకీయం దాగున్నదనే వాస్తవం అర్థమవుతున్నది.

**లోటస్‌పాండ్ కూల్చివేతలతో మొదలు**

హైడ్రా ఇటీవల ప్రభుత్వానికి ఇచ్చిన నివేదికలో 18 కూల్చివేతలు చేపట్టినట్టు వెల్లడించింది. అందులో తొలిసారి జూన్ 27న లోటస్‌పాండ్ వద్ద కూల్చివేతలు చేపట్టారు. జూలై 1, 4, 5, 14వ తేదీల్లోనూ పలుచోట్ల › 10వ పేజీలో

**నా కుటుంబసభ్యుల నిర్మాణాలున్నా కూల్చేస్తా**

బఫర్ జోన్‌లో ఉంటే నాకు వివరాలివ్వండి › 10

ఓల్డ్ సిటీ కాదు.. ఏ సిటీకైనా వచ్చి కూలగొడతారు

పార్టీలతో సంబంధం లేకుండా కూల్చివేతలు:సీఎం

**రుజువు ఇదిగో కూల్చేది ఎప్పుడు?**

దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్ భూముల్లో సీఎం సోదరుడు తిరుపతిరెడ్డి సొంతిల్లు?

ఆక్రమణలను ఎప్పుడు కూల్చేస్తారు? › 10

సీఎం రేవంత్ రెడ్డికి నెటిజన్ల సూటి ప్రశ్న

అక్రమ నిర్మాణంపై సోషల్ మీడియాలో చర్చ



## నిబంధనలకు లోబడే కూల్చివేతలు ఉండాలి


- ఆధారాలు పరిశీలించాకే చర్యలు
- హైడ్రాకు స్పష్టంచేసిన హైకోర్టు
- మల్లారెడ్డి, మారుతి విద్యాసంస్థలకు ఊరట
- కూల్చివేత నోటీసులను రద్దుచేసి, షోకాజ్ నోటీసులుగా మార్చిన కోర్టు

హైదరాబాద్, ఆగస్టు 28 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్‌లో అక్రమ నిర్మాణాల కూల్చివేతకు హైడ్రా చేపడుతున్న చర్యలన్నీ చట్ట నిబంధనలకు అనుగుణంగా ఉండాలని హైకోర్టు తేల్చిచెప్పింది. మల్లారెడ్డి, మారుతి ఎడ్యుకేషన్ సొసైటీ విద్యాసంస్థల నిర్మాణాలను కూల్చివేసేందుకు 7 రోజుల గడువుతో తాహసీల్దార్ ఇచ్చిన నోటీసులను రద్దుచేసి, వాటిని షోకాజ్ నోటీసులుగా సవరించింది. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లపై నోటిఫికేషన్లు జారీచేసి, ఆక్రమణదారులకు నోటీసులు ఇవ్వాలని, వారు చూపించే ఆధారాలను పరిశీలించాకే ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. మల్లారెడ్డి, మారుతి ఎడ్యుకేషన్ సొసైటీల పిటిషన్లు పరిష్కారమైనట్టు ప్రకటిస్తూ తుది ఉత్తర్వులు జారీ చేసింది. రంగారెడ్డి జిల్లా కుత్బుల్లాపూర్ మండలం దుండిగల్ (ప్రస్తుతం మేడ్చల్ › 10వ పేజీలో



సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపనకు బుధవారం భూమి పూజ చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

# డిసెంబర్ 9న తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ



రూపురేఖలు మార్చి ఏర్పాటు చేస్తాం

జేఎన్‌టీయూ ఫైన్‌ఆర్ట్స్‌కు బాధ్యతలు

మేధావుల సూచనతోనే సెక్రటేరియట్ ఎదుట రాజీవ్‌గాంధీ విగ్రహం పెడ్తున్నం

సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహ భూమి పూజలో సీఎం రేవంత్

హైదరాబాద్, ఆగస్టు 26 (నమస్తే తెలంగాణ): సచివాలయ ప్రాంగణంలో డిసెంబర్ 9న తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. మిలియన్ మార్చ్ తరహాలో లక్షలాది తెలంగాణ బిడ్డల సమక్షంలో విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పారు. సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపనకు బుధవారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. దసరా వరకు మంచి రోజులు లేకపోవడంతో భూమి పూజ ముందుగా చేస్తున్నామని వివరించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కేరళ పర్యటనలో ఉండటం, మంత్రులకు ఇతర కార్యక్రమాలు ఉండటంతో హాజరుకాలేదని తెలిపారు. రాష్ట్ర పాలనకు సంబంధించిన నిర్ణయాలన్నీ ఇక్కడే జరుగుతాయని అందుకే సచివాలయ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు › 10వ పేజీలో


**మాస్కో సదస్సుకు కేటీఆర్**

ఆహ్వానించిన స్కోల్‌కోవ్ సంస్థ

ఫెస్టివల్ ఆఫ్ ఫ్యూచర్ సదస్సులో ప్రసంగించాలని లేఖ

వచ్చే 5 నుంచి 7 వరకు సదస్సు

› 3



# మాఫీ కాకపోతే రైతే బాధ్యుడా?



కుటుంబ నిర్ధారణ సర్వే ఉద్దేశం ఇదేనా? › 12

సందేహాలు వ్యక్తంచేస్తున్న రైతు సంఘాలు

రైతు స్వయంగా కుటుంబాన్ని ధ్రువీకరిస్తేనే మాఫీ

అందులో ఏ ఒక్కరూ ఐటీ చెల్లించినా మాఫీ బంద్

రేషన్‌కార్డు లేని 2 లక్షల మంది రైతులకు కోత

సీఎం లెక్కల్లో రేషన్‌కార్డు లేనివారు 6.36 లక్షలు

కుటుంబ సర్వే చేస్తున్నది 4.24 లక్షల మందికే

ఆ 4 లక్షల్లోనూ ఎందరికి వస్తుందో!

## కొనుగోలు కేంద్రాలు పెట్టరా?



మార్క్‌ఫెడ్ సెంటర్ల ఏర్పాటులో ఇంత నిర్లక్ష్యమా?

పప్పు దినుసుల రైతుల ఆశలు అడియాసలైనయ్

పెసర క్వింటాల్‌పై 2500 నష్టపోతున్నరు › 3

సీఎం రేవంత్‌రెడ్డికి హరీశ్‌రావు బహిరంగ లేఖ



షాబాద్‌లో కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసేందుకు వచ్చిన ఎమ్మెల్యే కాలె యాదయ్య వాహనంపై కోడిగుడ్లతో దాడి చేస్తున్న కాంగ్రెస్ నాయకులు › 9

# కాలె యాదయ్యపై కోడిగుడ్లతో దాడి

**చేవెళ్ల ఎమ్మెల్యేకు కాంగ్రెస్ శ్రేణుల నుంచే నిరసన.. 'కల్యాణలక్ష్మి' పంపిణీలో అడ్డగింత**



## గునపాలు దించిన చేతులతో విగ్రహమా?

అది తెలంగాణ తల్లికే అవమానం

గాంధీ విగ్రహాన్ని గాడ్సే పెట్టినట్టే ఉంటది

తెలంగాణకు అక్కరకురాని బొమ్మలను తొలగించి తీరుతం: కేటీఆర్ › 10